ANDHRA LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 2nd March, 1954.

The House met in the Assembly Hall, Kurnool, at Eleven of the Clock, Mr. Speaker (The Hon. Sri N. Venkatramaiya) in the Chair.

QUESTIONS AND ANSWERS

Starred Questions.

Persons recruited from mofussil offices.

* 219 Q.—Sri G. Rama Rao:—Will the Hon. the Chief Minister be pleased to state.

(*a*) the number of clerks or officers recruited to the Secretariat services from the mofussil offices of the Andhra districts :

(*b*) the conditions of their services regarding their pay, seniority and promotions;

(*c*) whether it is a fact that no extra allowances have been given to the staff taken from the mofussil offices: and

(*d*) the extra or special allowances paid to the officers or staff transferred from Madras to Kurnool and whether the same is also paid to the staff taken from the mofussil?

The Hon. Sri T. Prakasam :—(a) One hundred and nine. (109).

(b) The pay of these officers will be determined with reference to the Fundamental Rules and the Service Rules. Seniority will be determind with reference to their date of first appointment to the Secretariat service. Promotions will be made on grounds of merit and ability, seniority being considered only where merit and ability are approximately equal.

(c) The answer is in the affirmative.

(d) No extra or special allowances are paid to the staff transferred from Madras to Kurnool except the payment of the allowance referred to in sub-section (7) of Section 63 of the Andhra State Act to Officers entitled to it.

[2nd March 1954

Sri T. Nagi Reddi:—Mofussil నుంచి తీసుకున్న official cadres కు సంబంధించి వాళ్ళు previous గా put up చేసిన సర్వీసు వాళ్ళ promotion సమయంలో consider చేస్తారా ? అట్లాకాకపోతే వాళ్ళకు నష్టంకాదా ?

The Hon. Sri T. Prakasam:—మరియొకపర్యాయం question వేస్తే బాగుంటుంది.

Sri T. Nagi Reddi:—Date of first appointment to the Secretariat మాత్రమే promotion సమయంలో consider చేస్తామన్నట్లు జవాబులో వున్నది. Previous service ను consider చేయకుండా date of first appointment మాత్రమే consider చేస్తే నష్టం కాదా ?

The Hon. Sri T. Prakasam:—ఇదివరకు వాళ్లు service చేసి వుంటే అది తీసుకోవలసి వుంటే తీసుకోబడతాయికాని దానికి ప్రత్యేకంగా arrangement లేకుండా తీసుకోబడదు ?

Sri T. Nagi Reddi:—ఇక్కడ ఒక చిన్నసమస్య ఏమిటంటే సెక్రటేరియట్ లో 4, 5 సంవత్సరాలు పనిచేసినవారు వుంటారు. Mofussil నుంచి సాధారణంగా Secretariat లోనికి తీసుకోరు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన సందర్భములో మాత్రము తీసుకున్నారు. మన అవసరాలకొద్దీ తీసుకున్న వీరి previous service ను గుర్తించకుండా వుండడము న్యాయమా ?

ఇప్పుడు వాళ్ల previous service లెక్కలోనికి తీసుకోకుండావుంటే చాల నష్టం. ఇటువంటి సమయంలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినపుడు తీసుకున్న ఉద్యోగులకు వాళ్లుచేసిన previous service ను కూడా promotion సమయంలో లెక్కలోనికి తీసుకుంటారా ?

The Hon. Sri T. Prakasam :-అదిన్యాయమేఔతుంది, వాళ్లకు నష్టం అవుతుంది. అయితే అసర్వీసు మొదట ఎక్కడ చేసారో, అంతా పరీక్షచేసినతరువాత తీర్మానం చేయబడుతుంది.

Sri T. Nagi Reddi :-మీరు చెప్పిన సమాధానంలో date of first appointment to the Secretariat అన్న దానిమీద వచ్చింది ఇక్క. Andhra state Act 57 (ం) ప్రకారం allowances ఇస్తాము,

అన్నారు. ఆ allowance లు mofussil నుంచి కర్నూలువచ్చిన వారికి ఇస్తారా ? మద్రాసునుంచి కర్నూలు వచ్చినవారికికూడా వుండే ఇబ్బందులు వారికి మాత్రములేవా ?

The Hon. Sri T. Prakasam :-అటువంటి అభిప్రాయం ఏమీా లేదు. ప్రత్యేకంగా ఆ case వచ్చినపుడు పరీక్షచేసి న్యాయం ప్రకారం చేస్తాము.

Sri T. N. Venkatasubba Reddi :-Sir, in view of the fact that it is not possible for the Government to provide residence for the staff here, will Government consider the necessity for giving enough allowance for the staff for their own livelihood and for the upkeep of their family in places, where they have been working till now ?

The Hon. Sri T. Prakasam :—General గా అడిగారు వెంకటసుబ్బారెడ్డి గారు. ప్రత్యేకంగా ఏ కేసులు ఎట్లా చేయవలసి వస్తుందో అది చూసుకుని చేస్తారు ఎవరికైనా కుడా.

Sri V. Sri Krishna:— నాగిరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు ప్రత్యేకంగా వచ్చినప్పుడు చూస్తాము అని ముఖ్య మంత్రిగారు సమాధానం చెప్పారు. ఇదివరకు staff నుంచి representations రాలేదా ? వాటిని గురించి ఏమిశ్రద్ధ తీసుకున్నారు ?

The Hon. Sri T. Prakasam:-తీసుకోవలసిన అవసరంవచ్చినపుడు తప్పకుండా తీసుకుంటాము. ముందుగా ఎప్పుడో తీసుకోలేదు అంటే ఇప్పుడు చెప్పడానికి వీలుకాదు. తీసుకోకుండా పొరపాటు బడితే ఆపొరపాటు నాతోటివాళ్లు చేస్తే తప్పకుండా దిద్దుకుంటాను నాకేమీ అభ్యంతరం లేదు.

Sri T. Nagi Reddi:— వాళ్ళ conditions of service regarding scales and promotions సంబంధించి mofussil నుంచి తీసుకున్న వాళ్ళకు previous service కూడ consideration లోనికి తీసుకొని promotion వుంటుందని హామీ ప్రభుత్వము యిస్తుందా ?

The Hon. Sri T. Prakasam :— ఇప్పుడు వ్రాతమూలకంగా కూడా జవాబు యిచ్చాను. Opposition leader గారు time యివ్వవలసిన అవసరంవుంది. జనరలుగా అడిగితే హామీ యివ్వడానికి వీలుకాదు.

Sri V. Rama Rao :—Mofussil నుండి తీసుకున్నవాళ్ళకు యీ allowance యివ్వలేదని చెప్పారు. అయితే mofussil నుండి తీసుకున్న వాళ్ళకు యిక్కడ basic pay తో start చేసినట్లు కనబడుతుంది. దానివల్ల చాలా యిబ్బందులు పడుతారు వాళ్ళకు యిబ్బందులు తొలగించడానికి ప్రయత్నంచేస్తారా?

The Hon. Sri T. Prakasam :—ప్రభుత్వం అందరికివుండేటటు వంటి కష్టాలు, ఆయాసందర్భాలు అన్నీ గురించి చర్యతీసుకుంటుంది. ఏది అయినా వచ్చినపుడు ప్రత్యేకంగా ఆలోచించుకోవలసి వుంటుంది. ఒకరూలు తయారుచేయడానికి నాకు అధికారం వున్నప్పటికీకూడా ఏ విధంగా చేస్తాం అన్నది general గా చెప్పడానికి వీలులేదు.

Sri K. Govinda Rao :—Mofussil నుంచి వచ్చిన వాళ్ళ విషయంలో వారు తిరిగి వెళ్లిపోగోరితే permission యిస్తారా?

The Hon. Sri T. Prakasam :—న్యాయ ప్రకారంగా అటు వంటప్పుడు ఏది న్యాయమో అది చేస్తారు. లేకపోతే వారు హైకోర్టుకు writ పెట్టుకుంటారు.

Sri C. V. K. Rao :—Chief Minister గారు Opposition Leader గారు కలసి యీ Secretariat వుద్యోగులను సమావేశపరచి వారి కష్టసుఖాలను తెలుసుకొని వాటిని తొలగించడానికి ప్రయత్నిస్తారా? అని Chief Minister గారని ను ప్రశ్న అడుగుతున్నాను.

The Hon. Sri T. Prakasam :—Chief Minister గారు యిప్పుడువున్న పనే చేసుకోలేకుండా వున్నారు. అటువంటప్పుడు వారు చేస్తారనకోకండి. అయినప్పటికీ వారు స్వయంగా కాకపోయినా యింకొకరిని వుపయోగించి అయినా పనులుచేస్తారు.

Sri Vavilala Gopalakrishnaiah:-ప్రతిజిల్లానుంచి వుద్యోగస్తులను తీసుకువచ్చారు వాళ్లకు bonus యివ్వలేదని చెప్పారు. ఎందువల్ల? వాళ్లకు కూడా bonus యిస్తారా? రెండోది menials ను తీసుకు వచ్చారు వాళ్లకు కూడా bonus యిచ్చారా? యివ్వకపోతే వెంటనే ఇచ్చేందుకు చర్య తీసుకుంటారా?

The Hon. Sri T. Prakasam :— ఇదవరకు చెప్పిన జవాబులో

2nd March 1954]

యిదికూడా యిమిడి వుంది. ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు విచారించ వలసిన డ్యూటీ ప్రభుత్వంమీద వుంది. అలాచేస్తారు.

Sri Vavilala Gopalakrishnaiah :—Bonus యిస్తాం అని చెప్పి 6 నెలలు కావస్తోంది యింకా వారికి యివ్వకపోతే bonus వుద్దేశం భంగపడుతుంది. వెంటనే చర్యతీసు కుంటారా?

The Hon. Sri T. Viswanatham :— మొన్నటి budget Speech లో దాన్నిగురించిచెప్పాము. Bonus పేరిట కాకపోయినాయింకో రూపేణా డబ్బు ముట్టుతుంది.

Sri Vavilala Gopalakrishnaiah:—డబ్బు మాత్రం వాళ్లకు ముట్టడం లేదు.

Sri P, Pundarikakshacharyulu :—ఈ bonus ఏ cadres లో వున్న staff కి యిస్తారు ?

The Hon. Sri T. Viswanatham :—అది కొంచెం ప్రత్తరం వ్రాస్తే జవాబు వ్రాస్తాను. ఎందుచేతనంటే details లో కొంచెం difference వుంది.

Sri Pillalamarri Venkateswarlu :— ఏ ఏ details లో difference వుంది ?

The Hon. Sri T. Viswanatham :—మామూలుగా తక్కువ జీతం వాళ్ళకు యిస్తారు. అంకెలు జ్ఞాపకం లేదు.

Dry battery sets.

* 220Q :—Sri G. Yellamanda Reddi : Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) Whether the Government propose the installation of dry battery sets for community listening purposes; and

(b) if not, why?

The Hon. Sri N. Sanjeeva Reddi: Clause :- [a] and [b] The Government do not propose to use dry batteries for the operation of Community Receiver Sets for the following reasons :

[i] For a reasonable current drain from the battery by a radio set, the output of a dry battery set is generally lower than that of other types;

[ii] The life of dry batteries is very limited, as they get discharged even on storage without even being used. Consequently the stocking of spare battery sets will be a liability;

[iii] Dry batteries will not be readily available in quantities required by the Government to work the radio sets.

[iv] The life of the valves used in a dry battery set [1, 5 volt filament type] is much less than that of the valves used in other types of sets;

[v] A dry battery radio set cannot economically be converted for mains operation when a village having such a community receiver, is electrified.

Relief measures in Ramachandrapur Taluk.

* 221 Q.—Sri K. Pattabhiramayya: Will the Hon. the Minister for Land Revenue be pleased to state the relief measures taken in the flood-affected area of Ramachandrapur taluk, East Godavari district?

The Hon. Sri K. Koti Reddi: A statement [a] containing the particulars required is placed on the Table of the House.

Sri K. Pattabhiramayya :— ఈ వరదబాధితులకు ప్రభుత్వం చేసిన సహాయంలో రాజకీయవాదులు లంచగొండి వుద్యోగస్తుల చర్యల కారణంగా కొన్ని అన్యాయములు చేసినపని తెలుసునా? అది enquiry చేస్తారా? అమలాపురం తాలూకాలో P. L. C. వారి భూముల్ని భూస్వాములు వేలంపాడిసాగుచేస్తూంటే వాటినితిరిగి తీసుకుని P. L. C. కి యిచ్చేమని రెవిన్యూ మంత్రిగారు చెప్పేరు. అట్లే భూస్వాములు ఆభూముల్ని నష్టపోయారు. చేరి లంకలో వున్నటువంటి భూమిని భూస్వామినుంచి తీసుకుని వరదచేరివల్ల. నష్టపోయిన వ్యవసాయ కూలీలుగల చేరిలంక P. L. C. వారికి యిస్తారా?

The Hon K. Koti Reddi :— మొదటి దానికి జవాబు చెబుతున్నాను. జనరలుగా ప్రభుత్వ వుద్యోగస్తులు లంచగొండితనం అంటే ఏ విధంగా enquire చేయగలను: specific cases చెబితే enquiry చేస్తాను.

(a) Vide appendix I at page 633 infra.

Krishna District Area Committee:

* 222 Q: Sri M. Lakshmanaswamy :—Will the Hon. the Minister for Finance and Law be pleased to state.

(*a*) whether it is a fact that the Krishna District Area Committee is abolished ;

(*b*) the reasons for the same ; and

(*c*) whether there is a proposal to reconstitute the Committee afresh?

The Hon. Sri T. Viswanatham : [a] & [b] The Area Committee for Krishna District has not been abolished by Government. But four out of the five members of the Committee have absented themselves from three consecutive meetings of the Committee and have thus ceased to hold office under section 13 [5] [a] of the Madras Hindu Religious and Charitable Endowments Act, 1951.

(c) Yes.

క్రిష్ణాజిల్లా ఏరియాకమిటీ గవర్నమెంటువారు abolish చేయలేదు. కాని 5 గురు మూడుమాసాలు వరసగా absent అయినందువల్ల 13 Section 5 (a) clause క్రింద వారి సీట్లు ఖాళీ అయ్యాయి, ఇప్పుడుయీ Area Committee విషయమై ఒక శాసనం తీసుకు రావడానికి ఆలోచిస్తున్నాం. అందుచేత వెంటనే reconstitute చేయదలచలేదు.

Sri K. Rajagopala Rao :—యీ Committee లను శాసన సభ్యులతో ఏర్పాటు చేస్తారా ? లేక. యితరులతో ఏర్పాటు చేస్తారా ?

The Hon. Sri T. Viswanatham:—యీ Area Committee లు చాలయిబ్బందులతో కూడుకున్న సమస్య. అందుకని ప్రత్యేకమైన శాసనము తీసు కొస్తున్నాము.

Sri C. Pulla Reddi :—వీటి functions ఏమిటో తెలియ జేస్తారా ?

The Hon. Sri T. Viswanatham:—యిరవై వేల ఆదాయానికి తక్కువగా వున్న temples పైన యీ కమిటీలకు ఆధిపత్యము యిచ్చారు.

Sri Pillalamarri Venkateswarlu:—యీ Area Committee సభ్యులెవరో తెలియ జేస్తారా ?

[2nd March 1954

The Hon. Sri T. Viswanatham;—క్రిష్ణా జిల్లానుంచివచ్చిన వాండ్లెవరని అడుగుతారే మండి.

Sri Pillalamarri Venkateswarulu:— కిష్టాజిల్లానుంచిabsent ఐనసభ్యులు ఎవరైన ఉన్నారా ?

The Hon. Sri T. Viswanatham :—Absent అయినది మొత్తం ముగ్గురు సభ్యులు, శ్రీమతి సీతామహాలక్ష్మమ్మ మొదటి రెండు మాసాలు attend ఐనారు. మిగిలినవారెవరు attend కాలేదు

Sri Pillalamarri Venkateswarulu :—వారి పేర్లు కావాలి.

The Hon. Sri T. Viswanatham :—శ్రీమతి సీతామహాలక్ష్మమ్మ, కాకాని వెంకటరత్నం రమణయ్య కాశీశ్వరరావు, కూర్మయ్య M. R. అప్పారావుగార్లు

Sri Pillalamarri Venkateswarulu : — యింకులో అంతా కాంగ్రెస్ సభ్యులే వున్నారు. యితర పార్టీలకు చెందిన సభ్యులను వేస్తారా ?

The Hon. Sri T. Viswanatham :—అందుకే co[illegible] శాసనము తీసుకోస్తున్నాము.

Sri C. V. K. Rao :—మిగిలిన చోట్లలో కూడా ఇదేరీతిగా యీ కమిటీలు పని చేస్తాయా ?

The Hon. Sri T. Viswanatham :—మీరు కిష్టమండి [illegible] లేకపోతే abolish చేస్తాము.

Sri L. Lakshmana Das :—యీకమిటీలో దేవునిమీద నమ్మకము లేని వాండ్లను వేస్తారా ?

The Hon. Sri T. Viswanatham :—దేవునిమీద నమ్మకము వున్నా లేకపోయిన వ్యవహారజ్ఞానము వున్నవారిని తీసికోవాలి,

Kanigiri Government Hospital.

223 *Q:-Sri G. Yellamanda Reddi :-Will the Hon. t[illegible] Minister for Planning and Public Health be pleased to sta[illegible] whether the Government propose to build another ward [illegible] the Hospital in Kanigiri, Nellore district ?

2nd March 1954]

The Hon. Sri D. Sanjivayya :— The answer is in the affirmative.

Sri G. Yellamanda Reddi - Wardను కట్టించుటకు ప్రపోజలు వుందిగదా తక్షణం యీ పనిని ప్రారంభిస్తారా ?

The Hon. Sri D. Sanjivayya — తక్షణం begin చేయు డానికి చర్యలు తీసుకుంటాము

Sri T. Lakshminarayana Reddi :— మన ప్రభుత్వము నడిపే జిల్లా ఆస్పత్రులకు మిషన్ వారు నడిపే ఆస్పత్రులకు కొంత తేడావుంది. మిషన్ ఆస్పత్రులలో కావలసిన సౌకర్యాలు వున్నవి. ప్రభుత్వ hospitals లో కూడ కనీసమైన సౌకర్యాలు కలుగజేస్తారా ?

The Hon. Sri D. Sanjivayya :—Mission hospitals ఏ పద్ధతులపైన నడుస్తున్నారో ఆ విధముగనే అమలుపరుస్తున్నాము.

Sri C. Pulla Reddi :—యీ hospital కు యీ సంవత్సరపు budget లో provision చేశారా ?

The Hon. Sri D. Sanjivayya:—త్వరలోనే తెల్పుతాము.

Sri G. Joseph :—యీ Government hospitals కు ఎక్కువ మంది రోగులు రావడములేదు. కాని డాక్టర్లు మాత్రము తప్పుడు attendence చూపిస్తున్నారని ప్రభుత్వానికి తెల్పునా ?

The Hon. Sri D. Sanjivayya:— మీరు చెప్పేవరకు తెలియదు.

Sri G. Nageswara Rao :—రాజోలు ఆస్పత్రి పూర్తిగ పాడైపోయిందని దానిని ప్రభుత్వం తీసుకోబోతున్నదని యింతకు ముందు మంత్రిగారు చెప్పారు. ఇంకాతీసుకోలేదు ఇప్పుడైనా వెంటనే తీసుకొనడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri D. Sanjivayya:—ఇది పాడైందనిఎప్పుడూచెప్ప లేదు. ప్రభుత్వము దానిని అభివృద్ధిచేయాలనుకున్నది.

Permit-holders for drink.

* 224 Q. Sri S. Vemaiah : Will the Hon. the Minister for Education and Industries be pleased to state.

[a] the number of permit-holders for drink in the State districtwar ; and

[2nd March 1954

[b] number of gazetted officers out of them?

The Hon. S B. P. Pattabhirama Rao: [a] and [b]:

A statement (a) is placed on the table of the House.

దీనికి సంబంధించిన వివరాలు బల్లమీద పెట్టాము.

Sri S. Vemaiah .— అయ్యా, Gazetted officers ఇద్దరని చెప్పారు. వాండ్ల పేర్లు తెలియజేస్తారా?

The Hon. Sri T. Viwanatham :— వైజాగ్ జిల్లా కలెక్టర్ A. P. L. Gwin ఒకరు D. I. G. గా వున్న Ranson ఇంకొకరు.

Sri M. Hanumantha Rao·—అయ్యా యీప్రొహిబిషన్ గురించి ప్రచారము చేసే వారు permit holders లో నెందరున్నారు?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— సభ్యులకే బాగా తెలియాలి.

Sri Pillalamarri Venkateswarlu :—అన్నిజిల్లాలకన్న మూడు జిల్లాలనుంచి మాత్రమే వేశారు ఆ తారతమ్యమెందుకు?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—గౌరవసభ్యుల ప్రచారం అంతా యీ జిల్లాలలో లేదు గనుక కాలేదు.

Sri T. Nagi Reddi :— యీ మూడు జిల్లాలలో వలె ప్రభుత్వ దృష్టిలో వుంచుకొని ప్రత్యేకశ్రద్ధ వహించి అభివృద్ధి తీసుకురావడానికి ప్రభుత్వము తోడ్పడుతుందా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :- అన్ని జిల్లాలను ఆనాడికి తీసుకరావాలని ప్రభుత్వ అభిప్రాయము.

Sri P. Ranga Reddi :—అధ్యక్షా, Prohibition శాస్త్రిలను అనుసరించి అసెంబ్లీ సభ్యులకు ఏలాంటి షరతులు లేకుండ permits యిస్తారా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—మీకు సౌఖ్యంగా కావాలేమో చెప్పండి (నవ్వు)

---

[a] Vide Appendix II at p 635 infra.

Veterinary doctors.

* 225 Q.—Sri G. Yellamanda Reddi : Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state whether the Government will instruct the Veterinary doctors in the taluks to camp at central places of the firkas once in a month so that the villagers may receive medical aid regularly for their livestock ?

The Hon. Sri P. Thimmá Reddi : The Touring Veterinary Assistant Surgeon who is in charge of a Taluk usually is expected to do systematic touring for a minium period of 20 days in a month visiting various villages in his jurisdiction. On days he remains at Headquarters he treats cases brought to him. In order to enable farmers to have the benefit of continuous treatment for sick animals, these veterinary 'Touring Billets' are being converted into Minor Veterinary Dispensaries and placed in charge of another Veterinary Assistant Surgeon or Veterinary and Livestock Inspector. They are located at the Headquarters of a Veterinary Assistant Surgeon. This arrangement ensures the presence of a Veterinary Assistant Surgeon or Veterinary and Livestock Inspector at Headquarters and continuity of treatment for sick animals brought there. Apart from this arrangement, it is proposed to entrust the Veterinary Assistant Surgeons in charge of minor Veterinary Dispensaries with systematic touring in the villages in his jurisdiction. In view of these arrangements, it is considered unnecessary to instruct the Veterinary Doctors to camp at central places of firkas once in a month. అధ్యక్షా, ప్రశ్నలో కోరినప్రకారము ఫిర్కా కేంద్రాలలో ప్రత్యేకంగా Veterinary doctors ను పెట్టడము అవసరము లేదు. ఎందుకంటె Veterinary Doctor Headquarters లో వున్నపుడు అతని దగ్గరకు వచ్చిన కేసులను ట్రీట్ చేస్తాడు. యీమధ్య అక్కడక్కడ గ్రామాలలో First Aid centres అన్నిచోట్ల ఏర్పాటుచేసాము కూడా.

Sri G. Yellamanda Reddi :—కనీసము నెలకు నాలుగైదు రోజులు ఫిర్కాల హెడ్ క్వార్టర్సుకు డాక్టరుగారు వెళ్ళి అచ్చట వైద్య సహాయము చేయుటకు ప్రభుత్వం చర్యతీసుకుంటుందా ?

The Hon. Sri P. Thimma Reddi :— 4, 5 రోజులు వరు సగా పశువుల డాక్టరు తిరగటానికి వీలు లేదు. ఎక్కడనుండైనా రిపోర్టులు

వస్తే, ఒక్కడికి వెళ్ళటం జరుగుతుంది. అన్ని గ్రామాలు తిరిగే టట్లుగా వుంటే-ఒక్కడికి ,వెళ్ళటం కష్టముగా వుంటుంది ?

Sri G. Sivasankara Reddi :—May I know whether the Government are going to appooint more Veterinary doctors in the State ?

The Hon Sri P. Thimma Reddi :—పెట్టవలయుననేవుద్దేశ్యము కాని డబ్బు అనేది ప్రధానమైన విషయమని మీకూ తెలుసును. ప్రభుత్వం తప్పక యోచిస్తుంది

Sri C. Ramalingaiah :— ఇప్పటికి ఫస్టు aid సెంటర్సు ఎన్ని open చేశారు ?

The Hon. Sri P. Thimma Reddi :—ప్రత్యేక ప్రశ్న వేయండి. కొన్ని నడుస్తున్నవి.

Sri V. Rama Rao:— పశువులకు అంటురోగాలు వస్తున్నవి. కొంతమంది వెటర్నరీ కాంపౌండర్సును నియమించి యీఅంటు జాడ్య నివారణకు ప్రయత్నము చేస్తారా ?

The Hon. Sri P. Timma Reddi :— ఇందును గురించి ఏర్పాటు చేయటానికి ప్రయత్నాలు చేస్తాము.

Sri S. Kasi Reddi :—దర్శి, పొదిలి తాలూకాలలో-పశువులకు విపరీతముగా జబ్బులు వస్తున్నవి అక్కడ డాక్టర్లు చూడలేకపోవుచున్నారు. అందువల్ల దర్శి తాలూకాకు ఒక డాక్టరును ఏర్పాటు చేయటానికి - ప్రభుత్వం పూనుకుంటుందా ?

The Hon. Sri P. Timma Reddi :—తప్పని సరిగా ఆలోచన చేస్తాము !

Sri G. Joseph·—రాష్ట్రములో - పశువుల ఆసుపత్రుల కోసము బిల్డింగులు కట్టిస్తామని - డాక్టర్లను ఏర్పాటు చేయించవలసినదిగా కోరుచూ అన్ని గ్రామాలనుండి పిటీషనులు వచ్చినవా ? వాటి ప్రభుత్వము యేమి చర్యతీసుకున్నది.

The Hon. Sri P. Thimma Reddi :—పిటీషనులు చాలా వచ్చి వుండవచ్చును. కాని డాక్టర్లను, పెట్టవలెనంటే, ఆ డాక్టర్లకు

2nd March 1954]

సంబంధించిన ఖర్చులను, భరించవలసి వుంటుంది. రాష్ట్రములో ఖర్చుల సంగతిని చూచుకొని, యీలాంటి పనులు చేస్తాము.

Sri M. Kune Rao :— చింతలపూడి వగయిరా ప్రాంతములలో వున్న కేంద్రాలను తీసివేశారు. అక్కడ పశువులు ఎక్కువగా చచ్చి పోవుచున్నవి. అక్కడ కేంద్రమును తీసివేయుటకు కారణమేమి? అక్కడ మరల ఒక దానిని స్థాపించటానికి ఏర్పాటు చేస్తారా ?

The Hon. Sri P. Thimma Reddi :—విచారణ చేస్తాము.

Sri M. Narayanaswamy :—పశుసంపద ప్రధానమైనదని, దేశంలో ప్రతిచోట, పశువుల ఆసుపత్రులను ఏర్పాటు చేస్తారా ?

The Hon. Sri P. Thimma Reddi :—మనిషి సంపదకే - ఆసుపత్రులు తగినన్ని ఏర్పాటు చేయలేక పోతున్నాము అంతకంటే పశుసంపదే ప్రధానమని, దృష్టిలో పెట్టుకుంటే చాలకష్టము. ప్రత్యేక మైన ఆలోచనచేస్తాము.

Sri P. Pundarikakshacharyulu :—ఇప్పుడు వెటర్నరీ స్టాఫ్ చాలా తక్కువగా వుంటున్నది. కొంతమంది నేటివ్ వైద్యులు పశువుల జబ్బులను బాగుచేసే వారు చాలమంది వున్నారు అటువంటి వారికి సబ్సిడీల రూపములో కొంత సహాయం చేసి యీ వైద్యమును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందా ?

The Hon. Sri P. Thimma Reddi :—అట్టివారుచేసే వైద్యం ప్రభుత్వం మంచిదని అనుకున్నట్లయితే, ఏర్పాటుచేస్తాము.

Sri R. Siddnna Gowd :— అంటు జాడ్యాలకేగాక, సామాన్య ఖాయిలాకు గూడ ఇంజక్షనులు చేయుటమనేది వాడుకలోవుంది. అది అన్ని చోట్ల ఏర్పాటు చేస్తారా ?

The Hon Sri P. Thimma Reddi :—మీరుచెప్పిన విషయం విచారించవలసి వున్నది.

Sri P. Venktasubbayya:— సరియైన పశువుల ఉత్పత్తికి artificial insemination centers బాగా పనిచేయుచున్నవి. ఇటు వంటిది బెంగుళూరులో ఒకటి వున్నది. అక్కడ బాగా success అవు తున్నది. ఆంధ్రరాష్ట్రంలో గూడ ఒక centre ను ఏర్పాటు చేస్తారా?

The Hon. Sri P. Thimma Reddi:— సెంటర్స్‌ను open చేయ్యాలని ప్రభుత్వఉద్దేశ్యమే కాని డబ్బు విషయమే యిబ్బంది.

Sri V. Sri Krishna:— మనుష్యుల వైద్యముకన్న పశువులు మొదల ఎక్కువ శ్రద్ధవహించ లేమని చెప్పారు మనుష్యుల విషయములో సౌకర్యాలు కలిగించ లేని ప్రభుత్వం సంతాన నిరోధనమును గురించి ప్రయత్నాలు సాగించింది. అటువంటిది యీపశువుల విషయములోకూడ తలపెట్టారా ?

The Hon Sri P. Thimma Reddi:— సభ్యులు ఇక్కడ అనేక బిల్లులను pass చేస్తూవుంటారు. అట్లాగే యీ విషయంలో కూడ ఒక bill ను pass చేయిస్తే తప్పక యోచిస్తాము.

Andhra Government Offices in Madras City.

* 226 Q. Sri C. V. K. Rao : Will the Hon. the Chief Minister be pleased to state.

[a] How many and which offices of Andhra State are situated at Madras City ;

[b] the reason for such offices being kept at Madras while there is a separate Andhra State ; and

[c] what amount of money and expenses to be spent on these offices, to be maintained at Madras City ?

The Hon. Sri T. Prakasam : [a] Twenty three Andhra Government Offices are located at Madras. A statement showing the offices of the Andhra Government which are located in Madras is placed on the table of the House.

[b] The offices are located at Madras for want of accommodation at Kurnool. The question of shifting them from Madras is under consideration of the Government.

[c] If the reference is to rent payable on office buildings the information is contained in the statement (a) placed on the table of the House.

మద్రాసులో ఆంధ్ర గవర్నమెంట్ తాలూకు 23 ఆఫీసులు వున్నాయి. వాటినిగురించి ఒక statement table మీద . పెట్టి యున్నాము.

(a) Vide Appendix III at page 637 infra.

2nd March 1954]

(b) యీ ఆఫీసులు మద్రాసులో ఎందుకు వున్నాయంటే ఇక్కడ కర్నూల్‌లో స్థలము లేక అక్కడనే వుంచవలసి వచ్చింది. వాటిని మార్చటం విషయంలో అనేక ప్రయత్నాలు చేస్తున్నాము. మొదట నుంచీ ఇప్పటివరకుచేసే ప్రయత్నాలు, సాగించడానికి వీలులేకుండా పరిస్థితులు వచ్చాయి. ఇప్పుడుగూడా ఆ ఆఫీసులను అక్కడనుండి తీసివేసి మనకు ఖర్చులు తక్కువగా వుండేటట్లు దేశంలో ఎక్కడో ఒకచోట, దగ్గరలోకి ప్రవేశపెట్టవలెననే ప్రయత్నాలు గవర్నమెంటు చేస్తూనే యున్నది. (c) దీనికి అద్దెఎంత అయినదీ అని అంటే, యీవిషయమై ఒక statement ను table మీద పెట్టాము.

Sri T. N. Venkatasubba Reddi :—ఇప్పుడు యిచ్చియుండిన వివరాలనుబట్టి అద్దెలు చాలా విపరీతముగావున్నవి. తక్కిన వాట్లలో గూడా యిట్లాగేవున్నదా !

The Hon. Sri T. Prakasam :—అద్దె ఎక్కువే. అన్నిచోట్ల గూడ rent అనేది, ఎక్కువగానే యిస్తున్నాము. గతిలేక యిస్తున్నామని చెప్పాను. అది తప్పించడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాము. సాధ్యమైనంత త్వరలో జరుగుతుందని, నమ్మకం, కలుగుతున్నది. నమ్మకం కలిగిన తరువాతగూడ, వెనుకకు పోతున్నది. అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. మీరు కొంచము ఓపిక పట్టండి. ఈ 23 ఆఫీసులను ఏవిధంగా తీసుకొని వద్దామా అని, అనుకుంటున్నాము. **Public Service Commission Office** యిక్కడకు వచ్చేటట్లు, ఇది వరకే ఏర్పాటు చేశాము. కొంచెము ఓపిక పట్టండి.

Sri C. V. K. Rao :—ఇన్ని ముఖ్యమైన ఆఫీసులు మద్రాసులో వుండటం మూలంగా, విపరీతమైన ఖర్చులే కాకుండా, అనేకమైన అవకతవకలు జరుగు చున్నవి. వెంటనే ఆంధ్రప్రాంతములో ఒకచోటకు వీటిని మార్చవలెననే వుద్దేశ్యం వున్నదా ? కాకినాడలో బిల్డింగులు వున్నవి. అవి చౌకగా, అద్దెకు దొరుకుతవని చెప్పుచున్నాను. అక్కడకు, వీటిని, మార్చుటకు వీలు వున్నదా ?

The Hon. Sri T. Prakasam :—కాకినాడలో భవనాలుంటున్నాయని C. V. K. రావుగారు చెప్పితే నాకు చాలా సంతోషము. C. V. K. రావుగారు అక్కడ Chairman గా ఉన్నారు గనుక, కాకి

నాడలో భవనాలు ఎక్కడ ఉన్నాయో, ఏయే ఆఫీసులు ఎక్కడెక్కడ పెట్టడానికి వీలుఉన్నదో తెలియజేస్తే దానిమీద జవాబు చెప్పడానికి వీలు ఉంటుంది.

Sri R. Siddanna Gowd :— అధ్యక్షా, గవర్నమెంటువారు ఇచ్చినటువంటి statement లో మొదటి item, Board of Revenue ఆఫీసు. ఇది Khaleeli buildings లో నెలకు 2617-8-0 రూపాయల ఖర్చుతో ఉంటున్నది. తరువాత Chief Conservator of Forests ఆఫీసుకు నెలకు 1,150. రూపాయలు అగుచున్నది. Director of Public Instruction ఆఫీసుకు 1,300 రూపాయలు ఖర్చు అగుచున్నది. మొత్తము అన్ని ఆఫీసులకు కలసి 11,659-8-0 రూపాయలు ఖర్చు అవుతున్నది. అంతేకాకుండా, గౌరవనీయ మంత్రులతో సంప్రతించటానికి, అనేకమంది Heads of Departments పలుమారు కర్నూలుకు వస్తూ ఉంటారు. ఈ ఖర్చు అంతాకూడ జాస్తిగా అవుతుంది. కనుక గుంటూరు-విజయవాడ ప్రాంతములో ఈ ఆఫీసులను శీఘ్రముగా మార్చడానికి ప్రభుత్వము యోచిస్తుందా?

The Hon. Sri T. Prakasam :—అన్ని యోచనలు ప్రభుత్వము వారుచేస్తూ ఉంటారు. కొద్దిరోజులలో సిద్ధన్నగౌడుగారికికూడ ఆసంగతి తెలుస్తుంది.

Sri M. Narayanaswamy :—అయ్యా, చాలా ప్రయత్నాలు జరుగుతూఉన్నాయని సెలవిచ్చారు. ఆ ప్రయత్నాల స్వరూపమేమిటో వివరిస్తారా? తరువాత భవనాలులేవు అని అంటున్నారు ఈ House లో ఒక కమిటీని నియమించి ఫలానా తేదీలోపల ఆంధ్రదేశములో ఎక్కడ భవనాలున్నాయో వెదకి ప్రభుత్వానికి తెలియజేయమని కోరారా?

The Hon. Sri T. Prakasam :—చేసే ప్రయత్నాలకు ఒక రూపముగాని, శరీరముగాని ఏమిలేదు. అవి అంటడానికి వీలులేనివి. ఫలితానికి వచ్చినప్పుడు బాగా తెలిసే సంగతులు గాని, అంతకంటె ప్రయత్నాల సంగతి చెప్పడానికి వీలులేదు. తరువాత ఈ House లోనుంచి ఒక కమిటీని ఏర్పరిస్తే మీరే మెంబర్లుగావస్తారు. తరువాత ఏమి సాధ్యముగాక ఎందుకన్నా వచ్చాము ఈకమిటీలోనికి అని విచారించవలసివస్తుంది. ఈ వ్యవహారము అలాంటిది. ఈ పరిస్థితులు అలాంటివి.

కనుక కమిటీ సంగతి ఇప్పుడు తీసుకోకుండా కొంత time పోయినతరువాత ఆ కమిటీని కూడ ఏర్పాటుచేస్తాము.

Sri T. Nagi Reddi :—ఈఆఫీసులును మనరాష్ట్రములో ఇమిడ్చడానికి వీలు ఉన్నదా, లేదా అని పరిశీలించే సందర్భములో గుంటూరు మునిసిపల్ కౌన్సిల్‌నుంచి ఈ విషయమై ఒక protest ఇస్తూ ఒక మెమొరాండం కూడ ఉన్నది కదా! దాన్ని ప్రభుత్వము జాగ్రత్తగా ఆలోచించి వీలైనంత త్వరలో వాటిని గుంటూరుకు పరిసర ప్రాంతాలకు మార్చడానికి ప్రయత్నము చేస్తారా ?

The Hon. Sri T. Prakasam :—నాగిరెడ్డిగారు గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ ఆ చరిత్ర పూరా చదువు కొన్నారో లేదో తెలియదు నాకు బాగా తెలుసును. ఎవరు ఏమి ప్రయత్నము చేసిన సంగతి ముందుకు వస్తుంది, తెలుస్తుంది. ఇప్పుడు ఒక పని చేసు కొన్నాము. ఆపని ఏవిధంగా ఉంటుందో చూడవలసి యున్నది ఇప్పుడు ఈ ఆఫీసుల యొక్క వ్యవహారము ఎవరైనా నెత్తిమీద పెట్టు కొని, వాటి విషయము చూడ గలిగినట్లైతే, అటువంటి వారిని కమటీగా ఏర్పరుచు కొంటాము. ఇప్పుడు ఈ శాసనసభ తీర్మానం ప్రకారం మిగిలిన వాటిని కూడ అక్కడనే పెట్టేటట్లుగా ఉంటే ఈ 23 ఆఫీసులు పెట్టడానికి మార్గము ఎవరైనా చూపిస్తే ఆ ప్రకారము చేస్తాము.

Sri T. Nagi Reddi:—ప్రముఖంగా జమీందారుల భవనము లున్నటువంటి బందరులోను నూజివీడు, విజయవాడ, గుంటూరులలోను ఆఫీసులను ఏర్పాటుచేయుడానికి అనుకూలంగా నున్నదా లేదా అని పరిశీలించడానికి తగినటువంటి కమిటిని వేసి ఒక నెల లేక నెలన్నర గడువు ఇచ్చి అంతలోపల ప్రభుత్వానికి తెలుపవలసిందని వారి సలహాలు తీసు కొని ఆప్రకారము చేయుడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

The Hon. Sri T. Prakasam:— కమిటీ వేసే సంగతి అట్లా ఉండగా నాగిరెడ్డిగారు ఇప్పుడు చెప్పినప్రకారం నూజివీడు, గన్నవరము, బందరు అని అంటున్నారు, ఇవి ఎన్ని మైళ్ళలో ఉన్నారో?

Sri T. Nagi Reddi :— మద్రాసు కూడ 250 మైళ్లు ఉంది. అదే విధంగా ఇవికూడ 250 మైళ్ళు దూరం ఉంటాయి.

[2nd March 1954

The Hon. Sri T. Prakasam:— మైళ్ళ సంగతి కూడ నాకు తెలుసును. అది కూడ చెప్పతాను. అన్నీ నాకు తెలుసును. బిల్డింగులు ఎక్కడెక్కడ ఏమియున్నాయో నాకు తెలుసు. అయితే ఒకటి ఆలోచించుకోవలసి యుంటుంది. ఏ ఆఫీసు ఎక్కడ పెడితే ఏ విధంగా పనిజరుగుతుందో ఆలోచించుకోవలసి యుంటుంది. బిల్డింగులు వుండవచ్చును.

Sri G. Rama Rao :—అయ్యా, మద్రాసునుంచి విజయవాడ గుంటూరుకు ఆఫీసులు మారిస్తే ఇవి capitals అవుతాయనే భయమున్నదా మీకు ?

The Hon. Sri T. Prakasam:—నాకు అనేకభయాలున్నాయి. మీరు వచ్చి తీరిస్తే, ఆ భయాలు తీర్చుకుంటాను.

Financial criteria for taking up new works.

* 227 Q:—Sri G. Yellamanda Reddi : Will the Deputy Chief Minister be pleased to state :

(a) the details about the financial criteria to b for taking up new works into consideration; and

(b) whether the Government relax the same mes proposed in backward areas?

The Hon. Sri N. Sanjeeva Reddi:—(a) The Go have been pursuing from 1946 onwards a liberal policy executing schemes not solely on considerations of direct financial return on the capital outlay but with due regard also to the need for augmenting supplies of food and improving the well-being of the people. In view of this, less stress is laid on the productivity test and more weight is given to such considerations as the additional food production expected, protection against the vagaries of the seasons, general economic benefit and national well-being. Having regard to this and the recurring commitments of the Government, schemes which promise to yield a return of at least 2% on the capital outlay are taken up for investigation.

(b) The answer is in the affirmative.

(ఎ) కొన్ని ప్రాంతాలకు ఎక్కువ ఆహారాన్ని పండించి ఇచ్చే ఉద్దేశ్యముతో 2% ఆదాయము వచ్చినా సరే, ఆలాంటి ప్రాజెక్టులను

ప్రారంభించేటటువంటి పాలసీని ప్రభుత్వము 1946 సంవత్సరమునుండి అనుసరిస్తోంది.

(బి) అవును.

Death of Handloom Weavers in Chirala.

*228 Q:—Sri Pragada Kotaiah: Will the Hon. the Minister for Land Revenue be pleased to state:

(a) whether the Government have received any report regarding the death of Poonamalli Venkateswarlu and Poonamalli Venkiah, handloom weavers of Chirala on the 22nd and 23rd August 1953 respectively; and.

(b) if so, what steps the Government propose to take to avert such hunger deaths among handloom weavers in future?

The Hon. Sri K. Koti Reddi:—(a) A telegram about the death of Poonamalli Venkateswarulu, weaver of Chirala on 22-8-53 was received from one Akkala Kotayya of Chirala by the Collector of Guntur on 23-8-53.

One Venkaiah, brother of the deceased Venkateswarulu also died 23-8-53.

(b) This does not arise as enquiries showed that neither of the two weavers had died of starvation and that their death was due to tuberculosis of which they were ailing for a long time.

Sri Pragada Kotaiah:—కనీసం అక్కడవున్న తహసీలుదారు, తరువాత కలెక్టరుగారు పంపిన రిపోర్టు టేబిల్ మీాద పెడతారా?

The Hon. Sri K. Koti Reddi:—వారికి కావలసిన విషయాలను గురించి నేను జవాబులు చెప్తతాను. అసలు ఆరిపోర్టులో యేముందో నాకు తెలియదు. ఆరిపోర్టే రాలేదు. ఆ రిపోర్టునుగురించి రావలసిన విషయాలు వచ్చాయి. ఆరిపోర్టుచూచి ఆలోచిస్తాను.

Sri Pragada Kotaiah:-ఆకలిబాధవల్ల వారు చనిపోలేదని, ప్రభుత్వము నిర్దుష్టంగా అధికారంతో చెప్పగలరా?

The Hon. Sri K. Koti Reddi:—ఆ రిపోర్టుసారాంశము ఆకలి బాధవల్ల వారుచనిపోవడం కాదనీ కొంతకాలంగా దగ్గుతో బాధ పడుతున్నారని, తరువాత 5, 6, మాసాలుగా T. B. వల్ల బాధపడి చనిపోవ

[2nd March 1954

టం జరిగించని report వచ్చింది. అదివరకు గూడా gruel centre చీరాలలో open చేసివుంటే, 5, 6 నెలలుగా యెవ్వరూకూడా రాలే దని, నిస్సందేహంగా అక్కడ Government Special gruel centres open చేశారని report వచ్చింది. కాబట్టి ఆజిల్లాకు సంబంధించినంత వరకూ, అతను ఆకలిబాధవల్ల చనిపోలేదని అతడు T. B. వల్లనే చని పోయాడని స్పష్టంగా తేలింది.

Sri Pragada Kotaiah :—అసలు డాక్టరు పరీక్షచేశింది చచ్చిన తర్వాతనా; చావకముందా, ఆరిపోర్టు టేబిల్ మీద పెడతారా ?

The Hon. Sri K. Koti Reddi :— పరీక్ష చేసినట్లు యేమీ లేదు. అసలు డాక్టరు పరీక్ష చేశారా లేదా, అతనిని పూడ్చినారా లేక కాల్చివేసినారా ? ఇటువంటివన్నీ అడుగుతే చనిపోయినతరువాత పూడ్చి వేయడమో కాల్చివేయటమో జరిగివుంటుందని చెప్పాలి.

Shifting of the District Headquarters Hospital, Anantapur.

* 229 Q:—Sri T. Nagi Reddi :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state,

[a] whether there is any proposal to shift the District Headquarters Hospital from its present place in Ananthapur; and

[b] if so, when ?

The Hon. Sri D. Sanjivayya :

[a] Some suggestion has been made that the Hospital should be shifted. There is, however, no specific proposal before Government yet.

[b] Does not arise.

Sri T. Nagi Reddi :—ఇది జిల్లా Headquarters Hospital అని పేరే గాని, తాలూకా Headquarters Hospital మాదిరిగా పూరిపాకలలోను, యిళ్ళలోను వుండి చాలా హీనంగా వున్నదని ప్రభుత్వానికి తెలుసా ? దీన్ని మార్చాలని ఎన్నో సంవత్సరాలుగా అడుగుతున్న సంగతి ప్రభుత్వానికి తెలుసా ?

The Hon. Sri D. Sanjivayya:—ఇది Tuluk Head-quarters Hospital గా వుండి చాలా హీనముగా వున్నదని మాత్రం కాదు. దాన్ని త్వరలోనే మార్చాలనే ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది.

Sri T. Nagi Reddi :—ఎన్నో సంవత్సరాలుగా దీనిని మార్చాలని ప్రభుత్వదృష్టికి వచ్చింది. దానిని యే place కు మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందో చెప్పగలరా ?

The Hon. Sri D. Sanjivayya :—ప్రభుత్వ దృష్టికి యెప్పుడు వచ్చిన సంగతి నేను చెప్పలేను. నేను స్వయంగా వెళ్ళి Hospital చూచాను. దానిని యేస్థలంలో పెడితే బాగుంటుందో అని నేను చూచాను. Director of Medical Services కు plans పంపించమని instructions పంపబడినవి. వారి proposals వచ్చిన తరువాత, పరిస్థితులు గమనించి, త్వరలో hospital shift చేస్తాము.

Sri R. Siddanna Gowd :—అనంతపురంజిల్లా ఆస్పత్రి తాలూకా Headquarters Hospital కంటె అధ్వాన్నంగా వుందని చెప్పినట్లు అర్థమౌతున్నది. ఇది unhealthy locality లో వుందని ప్రభుత్వం అంగీకరిస్తారా ?

The Hon. Sri D. Sanjivayya :—తప్పకుండా అంగీకరిస్తాను.

Sri T. Nagi Reddi :—అసలు Medical Department కొరకని 'five year plan' లో ఒక provision వుంది. ఆ provision క్రింద hospital ను మార్చడానికి ప్రభుత్వం five year plan లో చేర్పించడానికి యేర్పాటుచేస్తారా ?

The Hon. Sri D. Sanjivayya :—అది బాగా ఆలోచించి చెప్పవలసి వుంటుంది.

Age-limit to E. S. L. C. Public Examinations.

*230 Q:— Sri G. Yellamanda Reddi : Will the Hon. the Minister for Education and Industries be pleased to state:

(*a*) whether there is any proposal to relax the minimum age-limit of fifteen years for the private candidates seeking to apear for E.S.L.C. Public Examinations; and

(*b*) if not whether the Government will reduce the age-limit of 12 years in respect of candidates presenting English optional?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :—

(*a*) There is no proposal to reduce the minimum age limit of fifteen years for the private candidates seeking to appear for the E.S.L.C. Public Examination.

(*b*) The Government do not consider it desirable to reduce the age limit to 12 years in respect of candidates presenting English as an optional subject.

ప్రథమభాగానికిజావాబు :—Private గా 8–వ class E. S. L. C. పరీక్షకు వెళ్ళదల్చే విద్యార్థులకు 15 సంవత్సరములు వయస్సు అధమం వుండాలనే నియమాన్ని మార్చాలనే అభిప్రాయం ప్రభుత్వానికి లేదు.

రెండవ భాగానికిజవాబు:—English భాషను optional subject గా తీసుకొని వారికి ప్రత్యేక నిబంధనలో వయస్సు నియమాన్ని 12 సంవత్సరాలుకు తగ్గించాలని ప్రభుత్వానికి ఏలాంటి అభిప్రాయం లేదు.

Sri Vavilala Gopalakrishnaiah :— E. S. L. C. పరీక్షలకు వెళ్ళీ వారికి మార్కులు కావాలంటే వాళ్ళకు ఒకటో రెండో రూపాయిలు చార్జి చేస్తూ మార్కులు యిప్పిస్తారాండీ ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— ప్రత్యేకప్రశ్న వేస్తే జవాబుయిస్తాను.

Inundation of huts in Nellore Taluk.

*231 Q.—Sri K. Krishna Rao :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(a) whether it is a fact that the out-skirts of Gamallapalem near South Amalur in Nellore taluk have had high bunds of earth stacked by which the drainage and flood water, being denied the usual course inundated and is inundating the huts and lanes of the village;

(b) whether representations for the past one year to the Government and the Revenue authorities have been received in this behalf; and

(c) if so, the action taken by the Government thereon?

The Hon. Sri K. Koti Reddi :—[a] Yes. In 1952, the pattadars of the lands lying to the South east of Gamallapalem reclaimed their lands and dumped the surplus earth

2nd March 1954]

on the adjacent donka with the result that the level of the donka rose high and obstructed the flow of the drainage water which stagnated around Gamallapalem and inundated the houses.

[b] Representations in this matter were received in December 1952.

[c] A breach was made in the dumped earth and stagnated water was drained off. The Tahsildar is also taking steps to remove the obstruction to the free flow of drainage water. The District Board, Nellore is also taking steps to construct a pipe sluice on the L. F. Road to drain off the excess water.

Sri K. Krishna Rao :—అయ్యా, Representation చేసిన తర్వాత వర్షాలుపడి వరదలు వచ్చాయి. ఆవరదలవల్ల కొన్నియిళ్ళకు నష్టము వచ్చింది. తరువాత తిరిగి జాబు వ్రాసినా తహశ్శీల్దారు వెళ్ళి చూచి దాన్ని గురించి తగిన చర్యతీసుకోలేదు. ఇక ముందైనా వచ్చే వరదలకు యిళ్లుపడిపోకుండా ప్రభుత్వం ఏమైనా చర్యతీసుకుంటుందా ?

The Hon. Sri K. Koti Reddi :—వర్షాకాలం లోపలనే, ప్రభుత్వం తగిన చర్య తీసుకుంటుంది.

Societies functioning under the Co-operative Societies Act.

* 232 Q. Sri. P. Venkatasubbayya :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state.

[a] whether the crop loan and sale societies and marketing societies which are functioning under the Co-operative Societies Act in the State are doing any marketing business; and

[b] if so, the number of "Marketing Panchayatdars" who are working in the State and the commission paid to them so far from each society?

The Hon. Sri D. Sanjivayya :—[a] Yes, Sir.

[b] The number of marketing Panchayatdars working in the State is 91 only in the four Deputy Registrars' Circles of Anantapur, Bapatla, Srikakulam and Kurnool. Marketing business through the marketing panchayatdars is done only in Anantapur District and the amount of commission paid to them is Rs. 405-10-5.

Sri P. Venkatasubbayya :—ఇచ్చేకమీషను స్వల్పంగా వుంటున్నది. Marketing Agents ముందుకు రావడంలేదు. అందువల్ల సొసైటీలకువచ్చే కామన్ గుడ్ ఫండునుండి కొంతగౌరవ వేతనము వాళ్లకు యిచ్చేటట్లు ఏర్పాటుచేస్తారా ?

The Hon. Sri D. Sanjivayya :—మీరు చెప్పేది బాగా వుంటుంది. మార్కెటింగు సొసైటీల ద్వారా business చేస్తే బాగుంటుంది కాబట్టి, అది ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Sri K. Govinda Rao:—మన రాష్ట్రంలోవున్న సొసైటీలలో ఎన్నో supersession క్రిందవున్నవి. ఎన్ని elected bodies నిర్వహిస్తున్నారో చెప్పగలరా ?

The Hon. Sri D. Sanjivayya:-నాలుగు వున్నవి. దీనికి ప్రత్యేక ప్రశ్న వేయండి.

Sri Pragada Kotaiah :— Loan and Sale Societies కు, Marketing Societies కు functions ఒకేలాగున వున్నాయి. ఈ రెంటిని club చేయటానికి అవకాశము వున్నదా?

The Hon. Sri D. Sanjivayya:—Consolidate చేయటానికి అవకాశమువుంది. అది ఆలోచిస్తాము.

Compensation to landless sub-tenants.

*233 Q.—Sri K. Govinda Rao :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(a) whether it is a fact that the landless sub-tenants were not given compensation in respect of fire accidents in villages; and

(b) if so, why?

The Hon. Sri K. Koti Reddi:—(a) The answer is in the affirmative.

(b) The free monetary relief or relief in the shape of building materials is generally given to the victims of the fire accidents so as to enable them to reconstruct their lost or damaged huts. Only the actual owners of the damaged houses are entitled to the relief and not the tenants or sub-tenants.

2nd March 1954]

Sri K. Govinda Rao:—ఇప్పుడు యిళ్ళు తగులపడిపోయినవారికి relief యిస్తున్నారే, దీనిని కేవలం వ్యవసాయకూలీలకే యిస్తున్నారే తప్ప, కౌలు రైతులకు యివ్వడంలేదు. కౌలు రైతులు కూలీలు కాదని చెబుతూ వాళ్ళకు యివ్వడంలేదు. ఇది అన్యాయం. వారికికూడా యివ్వటానికి, ప్రభుత్వం అంగీకరిస్తుందా? నేను sub-tenants ను గురించి అడగడంలేదు?

The Hon. Sri K. Koti Reddi :—The question asked is: "Whether it is a fact that the landless sub-tenants were not given compensation in respect of fire accidents in villages;" It means sub-tenants of these houses; it is capable of that interpretation also, and that is why the present answer is given. With regard to the point raised by hon. Member he may give a fresh question.

Sri K. Krishna Rao:—ఇప్పుడు భూములులేని (agricultural) వ్యవసాయ కూలీలకు compensation యిస్తున్నారు. అవసరాన్నిబట్టి భూములు, దానిలోహక్కు, ఏమిలేకుండా వున్నటువంటి కౌలుదార్లకు కూడా compensation యివ్వటానికి అవకాశం వుంటుందా?

The Hon. Sri K. Koti Reddi :—వరదల వల్లగాని fire accidents వల్లగాని నష్టపడిన యిండ్లలో sub-tenants గా వుండేవారికి కూడా relief యిస్తారా అని అడిగారు. ఈ యిళ్ళలో sub-tenants వుండి నష్టపడకుండా వుండేవారికి సహాయము చేయనక్కరలేదు.

Sri T. Lakshminarayana Reddi :—ఇళ్ళుకాలి పోయిన వారికి అడవులనుంచి కట్టెలు తెచ్చుకొనడానికి ఒప్పుకొనడం లేదు. కాంపోజిట్ స్టేట్‌లో అర్జీలు పెట్టుకొన్న మూడేండ్ల తరువాత కూడా కట్టెలు అందలేదు. కాబట్టి యిళ్లు కట్టుకొనడానికి బిల్లు ఎలము వగైరా కట్టెలు తెచ్చుకొవడానికి వీలుగా ఆంధ్ర ప్రభుత్వము చట్టము సవరిస్తుందా?

The Hon. Sri K. Koti Reddi :—ఈ విషయంలో Collector గారికి అధికారము వుంది. Standing instructions కూడా వున్నవి. అటువంటి సందర్భంలో, reserve forests నుండి యిండ్లు కట్టుకొనుటకు, స్థితిగతులను బట్టి, వారికి కావలసిన కట్టెలు యిస్తారు. ఇండ్లు కట్టుకొనడానికి కావలసిన కట్టెలు తీసుకొనడానికి, Collector అనుమతి

యిస్తారని అనుకుంటున్నాను. అనుమతి యివ్వకపోతే, నాకు తెలియ పర్చండి. అందుకు తగిన చర్య తీసుకుంటాను.

Sri T. Lakshminarayana Reddi :—కట్టెలు యిచ్చేటట్లుగా instructions యిచ్చామని చెప్పారు. వాటిలో classified wood, unclassified wood, కొట్టుకొనుటకు rules అతిక్రమించ వీలు లేదని చెప్పారుగాని, ప్రభుత్వము రైతులకు నిజంగా యిండ్లు కట్టు కొనుటకు కావలసిన కట్టెలు యివ్వవలసివుందని ప్రభుత్వము వుత్తర్వులు పంపిస్తారాండి ?

The Hon. Sri K. Koti Reddi:—అలాంటి హామీలు పేదవారికి ప్రత్యేకంగా యేమీలేవు ఇండ్లుపోతే, స్వతహా శక్తి వుండక, బీదవారు అయినవారికి కట్టెలు యిచ్చుటకు ఒక provision వుంది. ఆ ప్రకారము బీదవారికి, శక్తిలేనివారికి యిండ్లు తిరిగి కట్టుకొనడానికి కట్టెలు తప్పకుండా యిస్తారు.

Sri K. Bapanna Dora :—ఏజన్సీ ప్రాంతాలలోవుండే ప్రజలకు కట్టెలు కొట్టితెచ్చుకునే విషయములో ప్రభుత్వ వుత్తరువులు తెలుసు కొవటానికి, కలెక్టరుగారి వద్దకు వెళ్లి, పర్మిట్ తెచ్చుకొనవలసి వున్న దన్న విజ్ఞానము వారికి వుంటుందని ప్రభుత్వ వుద్దేశ్యమా ?

The Hon. Sri K. Koti Reddi :—వాళ్లు వెళ్లపనిలేదు. పెద్ద వుద్యోగస్తులె ఆపనిచేస్తారు. మీఅభిప్రాయం తెలిపితే, దాన్నిగురించి ఆలోచిస్తాను.

Sri Ch. S. R. V. P. Murthi Raju :—ఇల్లు దహనమై పోయి నప్పుడు బీదవారికి 20 రూపాయలు హరిజనులకిచ్చేది 30 రూపాయిలు పరిసరాలలోవున్న గవర్నమెంటు పోరంబోకుభూములలో వుండే తాడి చెట్లనుకూడా ఒక్కొక్కటి 7 రూపాయల చొప్పున విలువగట్టి డబ్బుకు బదులు యిస్తున్నారు. అలాగు యివ్వకుండా కట్టెలుగాని తాడిచెట్లుగాని డబ్బుగాక అదనంగా యిచ్చుటకు ఆలోచిస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :—ఆవిధంగా చూస్తే కొంత అన్యాయమేజరుగుతుంది. తాడిచెట్లు వుండే ప్రదేశమువుంది. లేని ప్రదే శమువుంది. 30, 40 రూపాయలతో ఒక limit fix చేసుకొని దానికి తగినంత ఏంతైనా ప్రభుత్వం సహాయముచేస్తుందని నానమ్మకము.

2nd March 1954]

Sri Ch. S. R. V. P. Murthi Raju:—తాడిచెట్లు యిచ్చినందు వల్ల గవర్నమెంటుకు వచ్చేనష్టము యేమిలేదుగాన ప్రభుత్వంయిస్తుందా? డబ్బుకు దీనికిసరిపోయేటట్లుచేయడంతప్ప ప్రభుత్వంఇచ్చేసహాయంఏమిటి?

The Hon. Sri K. Koti Reddi:—వేలంవేస్తే గవర్నమెంటుకు కొంత ద్రవ్యం రానేవస్తుంది.

Sri D. Seetharamaiah:— ఇల్లు కాలిపోయినవారికి చాల తక్కువ పైకము యిస్తున్నారు. కాని కొంత హెచ్చుచేయటానికి ప్రయిత్నంచేస్తారా?

The Hon. Sri K. Koti Reddi:—ఆలోచనచేస్తాము.

Sri Pillalamarri Venkateswarlu:—ఇప్పుడు ప్రభుత్వం చేసే సహాయం పొలంలేని కౌలుదార్లకు కూడా వర్తించేటట్లుచేసి, compensation యివ్వటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

The Hon. Sri K. Koti Reddi:—భూములులేని కౌలుదార్లు ధనవంతులుగా మద్రాసులో చాలమంది వ్యాపారము చేస్తున్నారు. అటువంటి వారికికూడా సహాయము చేయుమంటే, ఎట్లు చేస్తాము.

Sri Pilllalamarri Venkateswarlu:—భూమి లేని వ్యవసాయదార్లు భూమిని కౌలుకుతీసుకొని నష్టబడ్డ కౌలుదార్లకు కూడా వర్తించేటట్లు చేసే సదుపాయము ప్రభుత్వం పరిశీలిస్తుందా?

The Hon Sri K. Koti Reddi:—పేదవాళ్ళకు యివ్వమని instructions వున్నవి భూమిలేని కౌలుదార్లలో మాత్రం ధనవంతులు, భాగ్యవంతులు లేరా? నాకు తెలిసినంతమటుకు ధనవంతులు కాకుండా వుండే కౌలుదార్ల కివ్వాలి అని.

Sri V. Sri Krishna:—అసలు ప్రశ్నలోనే కొంచెము confusion వచ్చింది ఇదంతా "అద్దెదార్లు" అని అర్థంచేసుకున్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలకుకూడా వర్తింపజేసేటట్లు ప్రభుత్వం చేస్తారా? ఆ విధంగా instructions యిస్తారా, అనేది అసలుప్రశ్న.

The Hon. Sri K. Koti Reddi:—ఇది వ్యవసాయదార్లకు మాత్రమే వర్తిస్తుంది. పేదవారుగావుండిన వ్యవసాయదార్లు భాగ్యవంతులుగా ఎక్కడైనా వుండవచ్చు. అటువంటివారికికూడా యిది వర్తింప జేయటానికి మీరు తగిన సూచనలు చేస్తున్నారు. ఇదివరకువున్న instructions లో వాళ్ళకు యివ్వకూడదు అని అన్నాము. వ్యవసాయ కూలిగావుండి కౌలుకు తీసుకుంటే మాత్రము యివ్వకూడదు అనివున్నది.

Sri Pillalamarri Venkateswarlu :—కౌలుదార్లనుకూడా యీ విధానం క్రిందకు తీసుకొని రావటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri K. Koti Reddi :—అట్లా వీలుంటుందనే నా ఉద్దేశ్యము. అట్లా లేకుండాపోతే, కౌలుదార్లు అయియుండి బీదవాళ్లు అయితే, వర్తింపజేస్తాము. తప్పకుండా ఆలోచిస్తాము.

Sri N. Sivarami Reddi :—ఇళ్ళు కాలిపోయినవారికి Zinc sheets, Tin sheets సప్లై చేస్తారా ? వారికి తిరిగి యిళ్ళకు అగ్నిప్రమాదం లేకుండా ఆ విధంగా సప్లై చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri K. Koti Reddi :—ముప్పై, నలభై రూపాయల వరకు సప్లైచేయటానికి ప్రయత్నిస్తాము. వాటికి కంట్రోలుగూడావుంటే, మొట్టమొదట వాళ్ళకు priority యిచ్చేటట్లుగా తప్పకుండా ప్రయత్నిస్తాము.

Sri G. C. Kondaiah :—కొట్టాలు, పాకలు, కాలిపోయిన అవి చేర్చబడలేదు. కాలిపోయిన యిళ్ళు ప్రదేశమునుంచి అయిదు మైళ్ళలోపుగా తాడిచెట్లు వుండకపోయినట్లైతే, ఆ తాలూకా తహశ్శీల్దారు లేక రెవిన్యూ యినస్పెక్టరు ద్వారాగాని, యిళ్లు కాలిపోయిన వారికి తాడిచెట్లకుబదులు, డబ్బు కాలిన 15 రోజులలోగా వారికి లభించేటట్లుగా ప్రభుత్వం చూస్తుందా ?

The Hon. Sri K. Koti Reddi :—ఆలోచన చేస్తాము.

Sri G. C. Kondaiah:—దీన్ని speed up చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri K. Koti Reddi:—ఆలోచిస్తాము.

Sri S. Vemaiah:—Fire accidents జరిగినప్పుడు పదిరూపాయలకు లోబడి శిస్తు కట్టేవాళ్ళకు relief యిచ్చి, అంతకు పైన శిస్తు కట్టేవాళ్ళకు relief యివ్వడములేదు. అట్లుకాకుండా చిన్న చిన్న రైతులనిపించుకునే 20 రూపాయలు శిస్తు కట్టేవాళ్ళకు యీ relief scheme వర్తింపజేస్తూ, తాడిచెట్టు ఒక్కొక్కదాని ఖరీదు $2\frac{1}{2}$ రూపాయనుంచి $7\frac{1}{2}$ రూపాయికి పెంచబడినందున, యీ relief యిచ్చేదానికి తాడిచెట్టు 1 కి రూ 2-8-0 ఇచ్చుటకు ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri K. Koti Reddi:—ఆలోచిస్తాము.

Mr. Speaker:—Questions over.

II GOVERNMENT BILLS

THE MADRAS HINDU RELIGIOUS AND CHARITABLE ENDOWMENTS (ANDHRA AMENDMENT) BILL, 1954.

The Hon. Sri T. Viswanatham :—I beg to introduce the Madras Hindu Religious and and Charitable Endowments (Andhra Amendment) Bill, 1954, and move that the Bill be taken into consideration at once.

Sri Vavilala Gopalakrishnaiah :—On a Point of order, Sir, ఈ బిల్లు శాసన సభకు వచ్చేటప్పటికి ఆరురోజులు నోటీసు సభ్యులకు ఉండాలని రూలువున్నది. ఈ బిల్లును మాకు పోయిన నెల 26, 27 తేదీలకు అందజేశారు. ఈ బిల్లు విషయములో మాకు నోటీసు యిచ్చింది నిన్ననే గనుక నోటీసుకు టైము చాలదు. నోటీసు తక్కువగా వుందంటే, waive చేస్తామని మీరు అంటారు. ఇందులో నేను ఒక విషయము మనవి చేస్తాను. ప్రభుత్వము తరఫున బిల్లులు ప్రవేశపెట్టేటప్పుడు నోటీసుకు టైము లేకపోతే, waive చేస్తామంటారు. ప్రతిపక్షము వైపునుంచి వస్తే, నోటీసుకు టైము లేదు కాబట్టి ప్రవేశబెట్టకూడదు అంటారు. కాబట్టి యీనోటీసు విషయములో టైము చాలినా, చాలక పోయినా. రెండు పక్షాలవారికి ఒకేమాదిరి నోటీసుకు టైము యివ్వాలి. యిస్తే యిద్దరికి యివ్వాలి, లేకపోతే ఎవ్వరికి వద్దు అనే policy ను reciprocal గా ఉండేటట్లు ఇరుపక్షాలకు ఉపయోగంగా adopt చేస్తే బాగుంటుంది. ఈ బిల్లువిషయములో నోటీసుకు టైము చాలదు కాబట్టి, మీరు దీనికి రూలింగా యివ్వమని కోరుతున్నాను

Mr. Speaker :—When the motion has been allowed to come before the House, it means that the Speaker has waived the notice restriction. When the time comes, the hon. Member may move his amendment that the Bill be referred to a Select Committee.

The Hon. Sri T. Viswanatham :—అధ్యక్షా ! ఈ Hindu Religious Endowments Bill విషయమై, దీని amendments విషయమై నేను యిప్పుడు explain చేస్తాను. Explain చేసిన తరువాతకూడా మీరు ఈ Bill Select Committee కి వెళ్లాలి అంటే అభ్యంతరం ఏమీలేదు. అసలు ఈ Bill Select Committee,కి వెళ్ళవలసిన అవ

[Sri T. Viswanatham] [2nd March 1954

